**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08-06-2018.**

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ 2014వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.490/2014 సెక్షన్ 447, 354 ఐ.పి.సి** మరియు సెక్షన్ 8 ఆఫ్ పోక్సో కేసులో నిందితుడైన కృష్ణలంకకు చెందిన కొక్కిలిగడ్డ రాజశేఖర్ (24)కు ఈ రోజు అనగా ది.08.06.2018న 3వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) నిందితునకు 3 సం॥లు జైలు శిక్ష మరియు రూ.1000 జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, కృష్ణలంక, నల్లగేటు డౌన్ సమీపంలో నివసిస్తున్న మైనర్ బాలిక ఇంటికి ముద్దాయి అయిన కొక్కిలిగడ్డ రాజశేఖర్ ది.30.06.2014వ తేదిన రాత్రి సుమరు 11.00 గంటల సమయంలో వెళ్ళి ఇంటి తలుపు కొట్టగా సదరు మైనర్ బాలిక తలుపు తీసి బయటకు రాగా అమెను ఒక మహిళ ఫోన్ నెంబరు అడగగా అంతట ఆమె అర్ధరాత్రి సమయంలో ఇంటికి వచ్చి తలుపు కొట్టి ఈవిధంగా అడగడం ఏమిటి అని, ముందు నీవు ఇక్కడనుండి వెళ్ళిపో అని ఆమె తన ఇంటిలోనికి వెళ్ళుతుండగా సదరు నిందితుడు రాజషేకర్ వెనుక నుండి వచ్చి ఆమె చెయ్యి పట్టుకుని లాగి ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు మరియు జుట్టు గట్టిగా పట్టుకునగా అంతట ఆమె బయంతో గట్టిగా కేకలు వేయగా నిందితుడు అయిన రాజషేకర్ అక్కడ నుండి పారిపోయినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ సి.హెచ్.ఎన్.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణలంకకు చెందిన కొక్కిలిగడ్డ రాజషేకర్ (24)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ దోనేపూడి సాంబశివ రావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 9 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం బుజువైనందున, 3 వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) గారు, ఈ రోజు అనగా ది.08.06.2018న నిందితునకు 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1000 జరిమానా విధించడం జరిగింది.

---xx---